క్లుప్తంగా

ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయుడు

కాజీపేట: గ్రేటర్ పరిధిలోని 63వ డివిజన్ జూబ్లీమార్కెట్ ఆవరణలో కొలువుదీరిన దక్షిణముఖ అభయాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ధనుర్మాసోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ స్వామి వారికి గోదావరి నది జలాలతో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిపించి పూలు, తమలపాకులతో అలంకరించారు. ఆలయ ఆవరణలో భోగి, మకర సంక్రాంతి వేడుకలను నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

అధ్యయనోత్సవాల వేడుకలు ప్రారంభం

కాజీపేట : గ్రేటర్ పరిధిలోని 61వ డివిజన్ చైతన్యపురి కాలనీలో కొలువుదీరిన గోదాదేవి, పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం తెల్లవారుజామున 3 రోజుల అధ్యయనోత్సవాల వేడుకలు ప్రారంభమయ్యాయి. శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో పండితులు ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ జరిపించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పంజాల అశోక్ కుమార్ గౌడ్, కెప్టెన్ వడ్డెపల్లి నరేందర్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



రామన్నపేట : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) 2024 సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను వరంగల్ ఎంఈఓ ఎస్.విజయ్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.సుజన్ ప్రసాద్, వరంగల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు డి.రవీందర్, కె.రమేష్, ఖిలావరంగల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేణుమాధవ్, నర్సింహారావు, నాయకులు మహేష్, రామరాజు, శాంత, అమ్జద్, పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్

కేయూ క్యాంపస్ : నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంప్‌లో భాగంగా హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థి విగ్నేష్ ఎంపికయ్యాడు. ఇంటిగ్రేటెడ్ క్యాంప్‌లో 10 రోజుల పాటు హిమాచల్‌ప్రదేశ్ ధర్మశాలలో నిర్వహించిన ఇటీవల జరిగిన క్యాంప్‌లో భాగంగా ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబర్చి బహుమతి సాధించాడు. మంగళవారం కళాశాలలో విగ్నేష్‌ను ప్రిన్సిపాల్ ఆచార్య బన్న అయిలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.హనుమంతు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జరుపుల చందులాల్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కనకయ్య, డాక్టర్ శ్రీనివాస్ అభినందించారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

కేయూ క్యాంపస్: డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్స్ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి 2020 నవంబర్ 1లోపు డిగ్రీ పూర్తి చేసిన వారు తమ ఓటును నమోదు చేసుకోవాలని గ్రాడ్యుయేట్స్ ఫోరం అధ్యక్షుడు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్రరాజు కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ తిరుణహరి శేషు, డాక్టర్ చింతం ప్రవీణ్‌కుమార్, డాక్టర్ సత్యాగ్రహి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం



ఖిలా వరంగల్: హైదరాబాద్‌లోని వైద్య మండలి భవనంలో సోమవారం రాత్రి జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి సభ్యుడిగా ఎన్నికైన వరంగల్ ఫోర్ట్ రోడ్డుకు చెందిన డాక్టర్ నరేష్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మండలి చైర్మన్ డాక్టర్ రాజలింగం, రిజిస్ట్రార్ డాక్టర్ హనుమంతరావు నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ త్రివేణి, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్, తానా రాష్ట్ర అధ్యక్షులు వద్ది రాజ్ రాకేష్, వైద్య మండలి నామినెటెడ్ సభ్యులు డాక్టర్ శేషుమాదవ్, కృష్ణారెడ్డి, డాక్టర్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జ్‌ని కలిసిన 'రామగళ్ల'

హన్మకొండ: కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీపదాస్ మున్షీని పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ కలిశాడు. మంగళవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో మున్షీని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలి పా రు. అదే విధంగా వరంగల్ లోక్‌సభ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు.

14న గురుధామంలో సంక్రాంతి సంబురాలు

● 'ఉత్తమ' మహిళా, సంప్రదాయాల పోటీలు



సంక్రాంతి సంబురాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ట్రస్టీలు

వరంగల్: ములుగురోడ్డు సమీపంలోని సప్త గురుధామంలో జనవరి 14న ఆదివారం 'సంక్రాంతి సంబురాలు' కార్యక్రమం శివానందగురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపిచంద్ తెలిపారు. మంగళవారం గురుధామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సంబురాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి భోగి మంటలు, ముగ్గుల పోటీలు, సంప్రదాయ దుస్తులధారణ పోటీలు నిర్వహిస్తామన్నారు. మరో ట్రస్టీ బండారు సాయినారాయణ మాట్లాడుతూ సంప్రదాయ పద్ధతులపై పరీక్ష నిర్వహించి ఉత్తమ మహిళగా ఎన్నికైన వారికి రూ.10, 116, రెండో బహుమతి కింద రూ.5,116 , మూడో బహుమతి రూ.2,116 అందిస్తున్నామని తెలిపారు. ముగ్గుల పోటీకి అన్ని జిల్లాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. ఉత్తమ ముగ్గులు వేసిన మహిళలకు మొదటి, రెండో, మూడో బహుమతులు రూ.3116లు, రూ.2116లు, రూ.1116లు అందిస్తామన్నారు. అలాగే సంప్రదాయ దుస్తుల పోటీల్లో మగవారికి ఆడవారికి పిల్లలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. ఉత్తమ మహిళ, ముగ్గుల పోటీలలో పాల్గొనే భక్తులు 98484 23133 నంబర్‌కు వాట్సప్‌లో మెస్సేజ్ పెట్టి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ట్రస్టీలు గందె ఉమాశంకర్, రేపాల రామచందర్, లాయక్ అహ్మద్, పబ్బతి నరేష్, రేపాల ఆనంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రమను దోచేలా చట్టాలు



కేఎల్ మహేంద్రనగర్‌లో హెల్త్ క్యాంపులో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

దేశాయిపేట: కేంద్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను, కార్మికవర్గ సమస్యలను గాలికొదిలేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ అన్నారు. మంగళవారం 12వ డివిజన్‌లోని కేఎల్ మహేంద్రనగర్ డాక్టర్స్ కాలనీలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొని నాయకులు మాట్లాడుతూ సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా శ్రామికుల శ్రమను దోచే విధంగా తయారు చేసి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తోందన్నారు. జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డులు తీసుకోవాలని, ఇప్పటి వరకు నిజమైన భవన నిర్మాణ కార్మికులు లెబర్ కార్డు లేని పరిస్థితులలో ఉన్నారని అన్నారు. హెల్త్‌క్యాంపులో పరీక్షలు నిర్వహించుకున్న వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బుస్స రవీందర్, ఎండీ.ఖాసిం, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కుమార్, ఎం.అయిలయ్య, కేఎల్ మహేంద్ర నగర్ సీపీఐ శాఖ కార్యదర్శి పరికరాల రమేష్, ఎండీ.అక్బర్, షబానా, అంజద్, వరలక్ష్మీ, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలి

● డీఎంహెచ్ఓ వెంకటరమణ



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ వెంకటరమణ

గీసుకొండ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు బాల స్వస్థ కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) ద్వారా కృషి చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కె.వెంకటరమణ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఈఓ వాసంతితో కలిసి జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఆర్‌బీఎస్‌కేతో చేపడుతున్న విద్యార్థుల రక్తహీనత సమస్యపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏడాదికి రెండుసార్లు విద్యార్థులకు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ ట్యాబ్లెట్లను ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల్లో ప్రధానంగా రక్తహీనత సమస్య లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 8–12వ తరగతి వరకు అనీమియా ముక్త భారత్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. డీఈఓ వాసంతి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో విద్యార్థులకు హెచ్‌బీ డిజిటల్ మీటర్ ద్వారా పరీక్షలు నిర్వహించేందుకు ఉపాధ్యాయులు సహకరించాలన్నారు. డిప్యూటీ డెమో డాక్టర్ ప్రకాశ్, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులు పాల్గొన్నారు.

కేయూలో ఇద్దరికి డాక్టరేట్



శ్రీలత



కవిత

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఇద్దరి పరిశోధకులకు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. కేయూ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంటు విభాగం పరిశోధకురాలు కె.శ్రీలతకు యూని వర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. గ్రీవెన్స్ అడ్రెస్సల్ సిస్టమ్ ఇన్ ఐటీ ఇండస్ట్రీ ఏ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ ఆర్గనైజేషన్స్ అంశంపై సమర్పించిన పరిశోధనా త్మక సిద్ధాంత గ్రంథానికి శ్రీలతకు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం ఆచార్యులు టి.యాదగిరిరావు పర్యవేక్షణలో శ్రీలత తన పీహెచ్‌డీ పూర్తి చేశారు. కాగా కాకతీయ యూనివర్సిటీ ఇంగ్లిష్ విభాగం పరిశోధకురాలు ఎస్.కవితకు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. థీమ్ ఆఫ్ డయాస్పోరా ఇన్ ది నావల్స్ ఆఫ్ అనితారావు బాదామి అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి కవితకు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ వి.శ్రీనివాస్ పర్యవేక్షణలో కవిత తన పీహెచ్‌డీ పూర్తి చేశారు.

రక్తదానం ఇతరులకు ప్రాణదానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

విద్యారణ్యపురి: రక్తదానం ఇతరులకు ప్రాణదానం చేసినట్లవుతుందని అత్యవసర పరిస్థితుల్లో జీవితాలను రక్షించేందుకు, ఆరోగ్యరక్షణలో రక్తదానం మహాయోగ్యమని హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ధర్మేంద్ర అన్నారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం రెడ్ క్రాస్ సొసైటీ వారు విద్యార్థుల నుంచి రక్తం సేకరించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, శస్త్రచికిత్సల్లో రక్తాన్ని సకాలంలో పొందటంతో రోగుల ప్రాణాలను కాపాడవచ్చన్నారు. కేన్సర్, రక్తహీనత, తదితర రుగ్మతలున్న వారికి రక్తం ఎంతో ఉపయోగం అన్నారు. ఈ శిబిరంలో విద్యార్థులు 27 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరం కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ కిషన్‌రావు, డాక్టర్ మసూద్, జి.శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఇ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అరుణ్ ప్రభాత్, ఆర్. మాధవి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ఉత్సవాల నిర్వహణకు అనుమతినివ్వాలి



రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు ఈనెల 19 నుంచి 29 వరకు నిర్వహించనున్నామని అందుకు క్యాంపస్‌లోని క్రీడాప్రాంగణంలో, ఇండోర్ స్టేడియంలో నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఏబీవీపీ కేయూ అధ్యక్షుడు కొక్కుల ప్రశాంత్ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ వివేకానంద జయంతిని పురస్కరించుకొని కేయూ ఏబీవీపీ శాఖ, సామ జగన్మోహన్ మెమోరియల్ ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 29 వరకు నిర్వహిస్తున్నామని క్రీడా సాంస్కృతిక పోటీలకు అనుమతివ్వాలని కోరారు. అందుకు రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. రిజిస్ట్రార్‌ను కలిసిన వారిలో ఏబీవీపీ కేయూ సెక్రటరీ బి.శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ప్రణయ్, ఏబీవీపీ నాయకులు అజయ్, ప్రమోద్, యాకూబ్, రాము, ఫణీంద్ర, రమేష్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

కాగితపు గాలిపటాలను ఎగురవేయండి



కాగితపు గాలిపటాలతో విద్యార్థుల ప్రదర్శన

హసన్‌పర్తి: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కాగితపు గాలిపటాలను ఎగురవేయాలని స్థానిక సీఐ తుమ్మ గోపి పిలుపునిచ్చారు. 66వ డివిజన్ హసన్‌పర్తిలోని సుజాత విద్యానికేతన్ పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం పేపర్ కైట్స్ ర్యాలీ నిర్వహించారు. డివిజన్‌లోని ప్రధాన వీధులగుండా కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా కాగితపు గాలిపటం ఆవశ్యతను వివరిస్తూ విద్యార్థులు ముందుకు సాగారు. కార్యక్రమానికి సీఐ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ పర్యావరణరహిత కార్యక్రమాలు విద్యార్థి దశ నుంచే బోధించడం, సమాజానికి ఉపయోగపడే విధంగా సంసిద్ధులను చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుతోట రాంబాబు మాట్లాడుతూ 30 ఏళ్లుగా పర్యావరణ మిత్రయూనిట్ ఆధ్వర్యంలో అనేక పర్యావరణ రహిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో లక్ష్మణ్.ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రోజూ వ్యాయామం చేయాలి

హసన్‌పర్తి : ప్రతి రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తే ఆరోగ్యంగా ఉంటారని వాకర్ ఇంటర్నేషనల్ చీఫ్ కోఆర్డినేటర్ దేశిని లక్ష్మీనారాయణ అన్నారు. హసన్‌పర్తి మండలంలోని గోపాలపురంలో వాకర్ అసోసియేషన్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి దేశిని లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ప్రశాంతత జీవనం గడపాలని సూచించారు. ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకుని సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 200 వాకర్ అసోసియన్లు ఇంటర్నేషనల్ వాకర్‌కు అనుబంధంగా ఉన్నాయని వివరించారు. వల్లాల రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్, గౌరవ అధ్యక్షులు యాదిరెడ్డి, కామిడి సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, కార్యదరిశ వనపర్తి కుమారస్వామి, కోశాధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముందుకు అంబేడ్కర్ చరిత్ర



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న తెలంగాణ మాల పోరాట సమితి నాయకులు

హన్మకొండ: ప్రజల ముందుకు అంబేడ్కర్ చరిత్రను తీసుకుపోవడంతో వారి ఆశయ సాధనకు తెలంగాణ మాల పోరాట సమితి కృషి చేస్తుందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆ సంఘ నాయకులతో కలిసి ఆయన కరపత్రాలు ఆవిష్కరించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంబేడ్కర్ విగ్రహాల ఏర్పాటుతో పాటు సీడీలు, ఎల్‌ఈడీ స్క్రీన్‌ల ద్వారా అంబేడ్కర్ చరిత్రలో ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు వివరించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్, నాయకులు మగ్గిడి దర్గా స్వామి, శ్రీరాములు, పైడి, శంకర్, శంకర్, ఎల్లయ్య, శంకర్, రాణి, రవిగౌడ్ పాల్గొన్నారు.

బెస్ట్ వాకర్‌గా జంగా గోపాల్‌రెడ్డి



బెస్ట్ వాకర్ అవార్డును అందుకున్న గోపాల్‌రెడ్డి

విద్యారణ్యపురి: సైకిల్ వాకర్స్ అసోసియేషన్ జిల్లా 303 అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డికి బెస్ట్ వాకర్‌గా వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్‌పీ.రవీంద్ర చేతులమీదుగా ఇటీవలే అవార్డు అందుకున్నాడు. విశాఖ పట్నంలో ఇటీవల నిర్వహించిన కన్వెన్షన్‌లో క్యాష్ అవార్డుతో పాటు ఇంటర్నేషనల్ లెవెల్‌లో నిర్వహించిన వాకింగ్ పోటీల్లో గెలుపొందిన గోపాల్‌రెడ్డికి అవార్డును అందజేసి అభినందించారు. జంగా సైకిల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పర్యావరణం, హరితహారం, శబ్ద , వాయి కాలుష్యం, మట్టి వినాయకుల వినియోగం, ప్లాస్టిక్ నిషేధించటం తదితర అంశాలపై సైకిల్ వాకర్స్‌తో కలిసి అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, సదస్సులు నిర్వహించారు. గోపాల్‌రెడ్డిని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ ఇతర బాధ్యులు అభినందించారు.

'మలబార్'లో వజ్రాభరణాల ప్రదర్శన



వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభిస్తున్న మహిళా వినియోగదారులు

హన్మకొండ : హనుమకొండ నక్కలగుట్టలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో మైన్ అండ్ డైమండ్ (వజ్రాభరణాలు) ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు షోరూం హెడ్ అజీష్ అహ్మద్ తెలిపారు. మంగళవారం షోరూంలో మహిళ వినియోగదారులు మైన్ అండ్ డైమండ్స్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా అజీష్ అహ్మద్ మాట్లాడుతూ ఈ నెల 14 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద జ్యూవెలరీలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ ఒక్కటని అన్నారు. రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్‌వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాలున్నాయని వివరించారు. వినియోగదారులకు నచ్చినవి సొంతం చేసుకోవచ్చన్నారు. పాత వజ్రాభరణాలు పూర్తి స్థాయి విలువతో మార్పిడి చేసుకునే అవకాశం కొత్తగా కొనుగోలు చేసే వజ్రాభరణాలపై 22 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు వివరించారు. 22 క్యారెట్ల పాత బంగారం మార్పిడిపై జీరో శాతం తగ్గింపు పొందవచ్చన్నారు.

టీఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు శ్రీనివాస్ మృతి



శ్రీనివాస్ (ఫైల్)

రామన్నపేట : వరంగల్ రా మన్నపేటకు చెందిన అ మ్మ ఒడి మోక్షారామం ఫౌండేషన్, పద్మశాలి క్లబ్ వ్యవస్థాపకుడు, టీఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త రామ శ్రీనివాస్ మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతిపై రాజకీయ నాయకులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు, బంధువులు సంతాపం ప్రకటించారు.

శ్రీనివాస్ సేవలు మరవలేము

వరంగల్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు రామ శ్రీనివాస్ చేసిన సేవలు మరవలేవని, పద్మశాలి సామాజిక వర్గానికి తీరని లోటని అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వద్నాల నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, జిల్లా నాయకులు మార్గం ఎల్లయ్యలు తెలిపారు. అమ్మ ఒడిని ఏర్పాటు చేసి ప్రతి రో జు వృద్ధులకు భోజనాలు పెట్టడం, సిటీలో ము న్సిపల్ వార్డులకు చెత్త తీసుకెళ్లే రిక్షాలు సమకూర్చడం, తెలంగాణలోని పద్మశాలి అన్నసత్రాలకు చందాలు ఇవ్వడం, తెలుగు రాష్ట్రాల్లో ఉన్న దేవాలయాలకు నిధులు ఇవ్వడం, పద్మశాలి సంఘాలకు సేవ చేయడం వారి సేవా తత్వానికి నిదర్శనమన్నారు. ఆయన అకాల మరణానికి చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామని తెలిపారు.

మెట్టుగుట్టపై స్వామివారికి ప్రత్యేక పూజలు

మడికొండ: మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి మాసశివరాత్రిని పురస్కరించుకొని మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో గణపతి, రుద్ర హోమం, నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే. శేషుభారతి, అర్చకులు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనచార్యులు, సత్యనారాయణశర్మ, సాయిశర్మ, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వృద్ధులకు పండ్ల పంపిణీ



మామునూరు: అన్యువల్ రిఫ్రెషర్ కోర్సులో భాగంగా ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌కు చెందిన ఈ కంపెనీ కానిస్టేబుళ్లు మంగళవారం పున్నేలు క్రాస్‌రోడ్డులోని కనకదుర్గ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్పెషల్ పోలీసులు వృద్ధులను కలిసి పండ్లు పంపిణీ చేయగా ఆశ్రమ నిర్వాహకురాలికి నిత్యావసర సరుకులను అందజేసి సేవా దాతృత్వాన్ని చాటుకున్నారు. వృద్ధులను అసిస్టెంట్ కమాండెంట్లు రాంబాబు, వేణుగోపాల్‌రెడ్డి ఆత్మీయంగా పలకరించారు.

నిట్‌లో వైద్య శిబిరం

కాజీపేట అర్బన్ : నిట్ వరంగల్ క్యాంపస్‌లోని హెల్త్ సెంటర్‌లో మంగళవారం హైదరాబాద్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. కేర్ హాస్పిటల్ డాక్టర్లు సుధాకర్‌రెడ్డి, హరీష్‌లు నిట్ ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆస్టియో ఆర్థరైటీస్ వల్ల కీళ్ల నొప్పుల అనారోగ్యం వస్తుందని, సాధారణంగా వృద్ధులకు వచ్చే కీళ్ల నొప్పులు ఆర్థరైటీస్‌తో ఏర్పడుతాయని వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

కబ్జాకు స్థలాన్ని పరిశీలించిన కాలనీ పెద్దలు

కాజీపేట: 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీ 60 ఫీట్ల రోడ్డులో ఆక్రమణకు గురైన రహదారి స్థలాన్ని మంగళవారం సాయంత్రం కార్పొరేటర్ ఎలకంటి రాములుతో కలిసి కాలనీ పెద్దలు పరిశీలించారు. కొంతమంది భూకబ్జాదారులు రహదారి స్థలంలో కూలీలతో హద్దులు ఏర్పర్చుకున్నట్లుగా గుర్తించిన కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు నిరసన ప్రకటించారు. ఆక్రమణకు గురైన స్థలంలో పాతిన హద్దురాళ్లను తొలగించారు. కబ్జాదారులు మరోమారు వస్తే సీపీతో పాటు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాజ్‌మోహన్‌రావు 'సాక్షి'కి తెలిపారు.

సుందరయ్యనగర్‌లో అక్షింతల ఊరేగింపు

వరంగల్: జనవరి 22న అయోధ్యలో శ్రీ రామ విగ్రహ ప్రతిష్టాపనలో స్వామి వారికి సమర్పించే అక్షింతలు గడపగడపకు చేరవేయాలనే ఉద్దేశ్యంతో మంగళవారం కాశిబుగ్గ శివాలయం నుంచి సుందరయ్యనగర్ భక్తాంజనేయ స్వామి గుడికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. సుందరయ్యనగర్‌కు తీసుకు వచ్చే సమయంలో దారి పొడవునా భక్తులు, మహిళలు మంగళ హారతులు, మేళతాళాలతో యువకులు కాషాయ జెండాలు పట్టుకుని అయోధ్య అక్షింతలు ఊరేగింపుకు స్వాగతం పలికారు.

రోడ్డుకు అడ్డంగా సిమెంట్ స్లీపర్స్

కాశిబుగ్గ : వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న రైల్వే క్వార్టర్స్ రోడ్డుకు అడ్డంగా సిమెంట్ స్లీపర్స్ పెట్టారు. దీంతో కాలనీలోకి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వేస్టేషన్‌కు వచ్చే వాహనదారులు తమ వాహనాలను రైల్వే క్వార్టర్స్‌లో పెడుతున్నారన్న నెపంతో పార్కింగ్ కాంట్రాక్టర్‌కు మేలు చేసే విధంగా రైల్వే అధికారులు రోడ్డుకు అడ్డంగా స్లీపర్స్ పెట్టారని దాంతో తాము ఇళ్లలోకి వెళ్లాలంటే చుట్టు తిరిగి రావాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా రోడ్డుకు అడ్డంగా పెట్టిన సిమెంట్ స్లీపర్స్ తొలగించాలని వారు కోరుతున్నారు.

చెరువులు కాలుష్యం బారిన పడకుండా కాపాడాలి

కాజీపేట: జల కాలుష్యంతో పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న చెరువులు, కుంటల పరిరక్షణకు అవసరమైన చర్యలను వెంటనే ప్రభుత్వం చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ స భ్యుడు ఎం.చుక్కయ్య డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న చెరువులు, కుంటలను సీపీఎం ప్ర తినిధి బృందంతో కలిసి మంగళవారం వ్యర్థ జ లా లతో కలుషితమవుతున్న పలుచెరువులు, కుంటలను పరిశీలించారు.నగరంలోని అనేక ప్రాంతా ల్లో ఉన్న చెరువులు ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థ జలాలతో పూర్తిగా కలుషితమవుతున్నా మున్సిపల్ పాలకవర్గం దృష్టి సారించకపోవడం బాధాకరమన్నారు.


'మహాలక్ష్మి'తో డ్రైవర్లకు ఇబ్బందులు

హన్మకొండ: మహాలక్ష్మి పథకంతో డ్రైవర్లపై ఆర్థిక భారం పెరి గిందని ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. మంగళవారం హనుమకొండలోని జిల్లా బస్ స్టేషన్‌లో ఆర్టీసీ హైర్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ రీజి యన్ అధ్యక్షుడు మారిపల్లి రామిరెడ్డికి అద్దె బస్సుడ్రైవర్లు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఇస్తున్న జీతంపై అదనంగా 15 శాతం పెంచాలని అద్దె బస్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు బుర్రి హరి, కార్యదర్శి శివ, నాయకుడు రాజు కోరారు. డ్రైవర్లపై పనిభారం,ఒత్తిడి పెరిగినందున తమకు వేతనం పెంచాలని కోరారు.

సట్టా స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

ఖిలా వరంగల్ : పడమరకోటలోని నిర్జీవ ప్రదేశంలో రహస్యంగా ఆడుతున్న సట్టా స్థావరంపై టాస్క్‌ఫోర్స్ సీఐ పి.రమేష్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా దాడి చేసి రూ.2200 నగదు, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ. మధుసూదన్ తెలిపారు. మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి పడమరకోటలో నిర్జీవ ప్రదేశాల్లో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి రహస్యంగా ఆడుతున్న సట్టా స్థావరంపై టాస్క్‌ఫోర్స్ సీఐ ఆధ్వర్యంలో దాడి చేశారు. ఈ దాడిలో శివనగర్‌కు చెందిన బండి రాజు, కరీమాబాద్‌కు చెందిన గుజ్జారి కిరణ్‌లను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి మిల్స్‌కాలనీ సీఐ సురేష్‌గౌడ్‌కు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మామునూరు: ఖిలావరంగల్ మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఎల్లయ్య (70) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిఆలో మేకల యాదగిరి, మేకల సూరయ్య, వెంకటస్వామి, రావుల బాలరాజ్, నరేందర్, పోశాల సదానందం, వల్లాల రాములు, మేకల యాదగిరి, మందల జీవంత్‌రెడ్డి, వెంకటస్వామి ఉన్నారు.